https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

## భిక్షం తక్కువైందని కత్తితో దాడి

- రూ. 5 నాణెం ఇచ్చాడన్న కోపంతో వీరంగం
- సహాయం చేయబోయిన వ్యాపారిపైనే హత్యాయత్నం
- చాకచక్యంగా తప్పించుకున్న బాధితుడు
- యాచకుడిని పట్టుకుని పోలీసులకు అప్పగింత

2లో..



సంపుటి - 02 | సంచిక -309 | తెలంగాణ | బుధవారం | తేదీ: 15.04.2026 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 8 | వెల రూ.3

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

- జనాభా నియంత్రణ పాటిస్తే సీట్లు తగ్గిస్తారా?
- మహిళా రిజర్వేషన్ల సాకుతో దక్షిణాది కోటాను తగ్గించే కుట్ర
- దేశాభివృద్ధికి బాబాసాహెబ్ మార్గదర్శనం
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో అందరికీ సమాన విద్య
- అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 14

డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసే కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం లోయర్ ట్యాంక్ బండ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడుతూ.. కేంద్రంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.





# లోక్‌సభ సీట్లు 850

- మహిళా కోటాకు రంగం సిద్ధం!
- రాష్ట్రాలకు 815, యూటీలకు 35 స్థానాలు
- 2011 జనాభా లెక్కలే ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ
- అసెంబ్లీల్లోనూ 33 శాతం మహిళా రిజర్వేషన్లు
- సర్వాధికారాలతో 'కమిషన్' ఏర్పాటు
- రిజర్వేషన్ల పునర్వ్యవస్థీకరణకు ముసాయిదా సిద్ధం



న్యూఢిల్లీ : మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా లోక్‌సభ సీట్లు భారీగా పెంచేందుకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించిన మూడు కీలక ముసాయిదా బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు పంపిణీ చేసింది. ఒకటి.. మహిళా కోటా అమలుకు వీలుగా లోక్‌సభ సీట్లను ప్రస్తుతం ఉన్న 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు. పెరిగే స్థానాల్లో 815 సీట్లు రాష్ట్రాల నుంచి, 35 సీట్లు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఉండేలా ఈ బిల్లులో ప్రతిపాదించారు. రెండోది.. 2011 నాటి జనాభా గణాంకాల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిపేందుకు వీలు కల్పించే బిల్లు. మూడోది.. శాసనసభలను కూడా కలిగి ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, జమ్ముకశ్మీర్, పుదుచ్చేరిల్లో కూడా 33 శాతం కోటా అమలుకు వీలు కల్పించే బిల్లు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు గురువారం నుంచి జరుగుతాయనగా.. సోమవారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం ఎంపీలకు ఈ బిల్లుల ముసాయిదాలను పంపిణీ చేసింది. డీలిమిటేషన్‌లో భాగంగా ప్రతి రాష్ట్రంలోనూ 50 శాతం సీట్లు పెంచుతామని, ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని బీజేపీ నేతలు, మంత్రులు కొద్దిరోజులుగా విస్తృతంగా ప్రచారం చేశారుగానీ.. ఈ బిల్లుల్లో ఎక్కడా ఆ ప్రస్తావన లేదు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్టు మాత్రమే బిల్లులో పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరగాలని పేర్కొన్నారు. అయితే.. సీట్లకు సంబంధించి రాష్ట్రాలవారీగా తుది స్థానాల సంఖ్యను డీలిమిటేషన్ కమిషనే నిర్ణయిస్తుంది కాబట్టి బిల్లులో నిర్ణీత శాతాన్నిగానీ, సంఖ్యనుగానీ ప్రత్యేకంగా పేర్కొనలేదని ఎన్డీయే వర్గాలు వెల్లడించాయి.

## డీలిమిటేషన్‌పై రేవంత్‌కు అవగాహన లేదు

- దక్షిణాదికి అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో నిజం లేదు
- రాజకీయ లబ్ధి కోసమే సీఎం ఆరోపణలు
- ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు
- జనాభా ప్రాతిపదికన శాస్త్రీయంగా పునర్విభజన
- ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడం మానుకోవాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

2లో..

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 14

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీలిమిటేషన్ ప్రక్రియపై సీఎంకు కనీస అవగాహన లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, రాజ్యాంగబద్ధమైన ప్రక్రియలను వివాదాల్లోకి లాగవద్దని హితవు పలికారు.డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారాన్ని కిషన్ రెడ్డి కొట్టిపారేశారు.



## మోదీకి ట్రంప్ ఫోన్

- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై చర్చ
- 40 నిమిషాల పాటు సాగిన సంభాషణ
- హోర్ముజ్ జలసంధి భద్రతపై ఇరువురి ఆందోళన
- ఈ ఏడాదిలో నేతల మధ్య ఇది మూడో సంభాషణ
- అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రాధాన్యత
- ప్రధానిపై ట్రంప్ ప్రశంసల జల్లు

2లో..



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ, భారత ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశారు. మంగళవారం రాత్రి జరిగిన ఈ సంభాషణలో ఇరువురు నేతలు దాదాపు 40 నిమిషాల పాటు వివిధ అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఇరాన్-అమెరికా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, ప్రపంచ ఇంధన భద్రతకు కీలకమైన హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా ఉంచాల్సిన అవసరంపై వీరి మధ్య లోతైన చర్చ జరిగింది.

## నియోజకవర్గాల పునర్విభజన.. తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు

### అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 179కి పెంపు

- 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన సీట్ల కేటాయింపు
- రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలకు భారీ లబ్ధి
- మహిళా రిజర్వేషన్లతో మారనున్న అభ్యర్థుల సమీకరణలు

2లో..

మదూరి శ్రీరామ్, సిద్దిపేట టైమ్స్, ఏప్రిల్ 14

తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు మరియు మహిళా రిజర్వేషన్ బిల్లులు పార్లమెంటు ఆమోదం పొందితే రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ స్థానాల సంఖ్య 179కి పెరగనుండటంతో రాజకీయ సమీకరణల్లో భారీ మార్పులు రానున్నాయి. ఈ పెంపుదల ప్రధానంగా ఉమ్మడి జిల్లాల జనాభా ప్రాతిపదికన జరగనుంది. సీట్ల పునర్విభజనకు 2011 నాటి జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకోనున్నారు. ఆ సమయంలో రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఈ ప్రక్రియ ద్వారా అత్యధిక ప్రయోజనం చేకూరనుంది. రంగారెడ్డి జిల్లాలో ప్రస్తుతం ఉన్న 14 స్థానాలకు అదనంగా మరో 9 సీట్లు పెరిగి మొత్తం 23కి చేరే అవకాశం కనిపిస్తోంది.



## బాయిలర్ పేలుడుతో 13 మంది దుర్మరణం

- ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం..వేదాంత పవర్ ప్లాంట్‌లో సంభవించిన భారీ పేలుడు
- 40 మందికి పైగా కార్మికులకు తీవ్ర గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న అధికారులు

2లో..

శక్తి : ఛత్తీస్‌గఢ్‌లోని శక్తి జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. సింగితారి గ్రామంలో ఉన్న వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ బాయిలర్ ఒక్కసారిగా పేలిపోవడంతో 10 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ప్లాంట్‌లో వందలాది మంది కార్మికులు విధుల్లో ఉన్నట్లు సమాచారం. పేలుడు ధాటికి ప్లాంట్‌లోని ఒక విభాగం పూర్తిగా ధ్వంసం కావడమే కాకుండా, పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పొగ కమ్ముకోవడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఈ దుర్ఘటనలో 40 మందికి పైగా కార్మికులు గాయపడగా, వారిని వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్య వర్గాలు వెల్లడించాయి. సమాచారం అందిన వెంటనే అత్యవసర సహాయక బృందాలు, జిల్లా యంత్రాంగం ఘటనా స్థలానికి చేరుకుని శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక చర్యలను ముమ్మరం చేశాయి.



## బిహార్ నూతన ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌదరీ



- సుదీర్ఘ కాలం తర్వాత పగ్గాలు చేపట్టిన బీజేపీ
- రెండు దశాబ్దాల నితీష్ పాలనకు తెర
- బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవ ఎన్నిక
- నేడే సీఎంగా ప్రమాణ స్వీకారం

2లో..

పాట్నా: బిహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భారతీయ జనతా పార్టీ నేత, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరీ ఎంపికయ్యారు. గత రెండు దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న నితీష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయడంతో ఈ మార్పు సంభవించింది.

https://siddipettimes.com
సిద్దిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక
బుధవారం, హైదరాబాద్
15-04-2026
http://siddipettimes.com



# బిహార్ నూతన ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌదరీ

- సుదీర్ఘ కాలం తర్వాత పగ్గాలు చేపట్టిన బీజేపీ
- రెండు దశాబ్దాల నితీష్ పాలనకు తెర
- బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవ ఎన్నిక
- నేడే సీఎంగా ప్రమాణ స్వీకారం.

**పాట్నా:** బిహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా భారతీయ జనతా పార్టీ నేత, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరీ ఎంపికయ్యారు. గత రెండు దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలను శాసిస్తున్న నితీష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయడంతో ఈ మార్పు సంభవించింది. మంగళవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం విజయ్‌కుమార్ సిన్హా, సీనియర్ నేత మంగళ్ పాండేలు సమ్రాట్ పేరును ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలి బీజేపీ ముఖ్యమంత్రి: బిహార్ చరిత్రలో ముఖ్యమంత్రి పదవిని అధిరోహిస్తున్న తొలి బీజేపీ నేతగా 57 ఏళ్ల సమ్రాట్ చౌదరీ రికార్డు సృష్టించనున్నారు. 2005 నుంచి రాష్ట్ర ప్రభుత్వంలో జూనియర్ భాగస్వామిగా ఉన్న బీజేపీ, దాదాపు 20 ఏళ్ల తర్వాత స్వయంగా అధికార పగ్గాలు చేపట్టింది. సమ్రాట్ చౌదరీ ఓబీసీ వర్గంలోని కీలకమైన 'కుష్వాహా' కులానికి చెందినవారు. నితీష్ కుమార్ సూచన మేరకు, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని బీజేపీ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన సమ్రాట్ చౌదరీకి రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలతో అనుబంధం ఉంది. 1990లో ఆర్జేడీ ద్వారా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన, ఆ తర్వాత జేడీయూలో చేరారు. 2017లో బీజేపీలో చేరి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 243 మంది సభ్యులున్న అసెంబ్లీలో బీజేపీకి 89 మంది, జేడీయూకి 85 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఈ నేపథ్యంలో, బుధవారం లోక్‌భవన్‌లో సమ్రాట్ చౌదరీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## డీలిమిటేషన్‌పై రేవంత్‌కు అవగాహన లేదు

- దక్షిణాదికి అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో నిజం లేదు
- రాజకీయ లబ్ధి కోసమే సీఎం ఆరోపణలు
- ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు
- జనాభా ప్రాతిపదికన శాస్త్రీయంగా పునర్విభజన
- ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడం మానుకోవాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 14

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీలిమిటేషన్ ప్రక్రియపై సీఎంకు కనీస అవగాహన లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన, రాజ్యాంగబద్ధమైన ప్రక్రియలను వివాదాల్లోకి లాగవద్దని హితవు పలికారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారాన్ని కిషన్ రెడ్డి కొట్టిపారేశారు. "మేము కూడా దక్షిణాది రాష్ట్రం నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నాం. ఇక్కడి ప్రయోజనాలకు భంగం కలిగే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా, ఎన్నికల సంఘం పర్యవేక్షణలో అత్యంత పారదర్శకమైన, శాస్త్రీయ పద్ధతిలో ఈ ప్రక్రియ సాగుతుందని ఆయన వివరించారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూడటం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న చారిత్రాత్మక నిర్ణయం అమలు కావాలంటే పునర్విభజన తప్పనిసరి అని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఈ ప్రక్రియ పూర్తయితేనే మహిళలకు కేటాయించాల్సిన స్థానాలపై స్పష్టత వస్తుందని, దీన్ని విమర్శించడం అంటే మహిళా సాధికారతను అడ్డుకోవడమేనని అభిప్రాయపడ్డారు. కేంద్రం తీసుకునే ప్రతి నిర్ణయం దేశ సమగ్ర అభివృద్ధిని కాంక్షించే ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అపోహలను పక్కన పెట్టి వాస్తవాలను గుర్తించాలని ఆయన సూచించారు.

## మోదీకి ట్రంప్ ఫోన్.. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై చర్చ

- 40 నిమిషాల పాటు సాగిన సంభాషణ
- హోర్ముజ్ జలసంధి భద్రతపై ఇరువురి ఆందోళన
- ఈ ఏడాదిలో నేతల మధ్య ఇది మూడో సంభాషణ
- అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రాధాన్యత
- ప్రధానిపై ట్రంప్ ప్రశంసల జల్లు

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ, భారత ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశారు. మంగళవారం రాత్రి జరిగిన ఈ సంభాషణలో ఇరువురు నేతలు దాదాపు 40 నిమిషాల పాటు వివిధ అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఇరాన్‌అమెరికా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, ప్రపంచ ఇంధన భద్రతకు కీలకమైన హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా ఉంచాల్సిన అవసరంపై వీరి మధ్య లోతైన చర్చ జరిగింది. ప్రధాని మోదీ ఈ ఫోన్ సంభాషణ వివరాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "నా మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాలలో మన ద్వైపాక్షిక సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించుకున్నాం. అన్ని రంగాల్లోనూ సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాం" అని మోదీ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులకు ఆటంకం కలగకుండా హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచడం అత్యంత ప్రాముఖ్యమని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ భేటీపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందిస్తూ.. సంభాషణ అత్యంత ఫలవంతంగా సాగిందని చెప్పారు. "మేమందరం మిమ్మల్ని ప్రేమిస్తున్నామని మీరు తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నాను" అని ట్రంప్ నేరుగా మోదీతో అన్నట్లు ఆయన వెల్లడించారు. పశ్చిమాసియాలో శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలను అమెరికా పూర్తిగా సమర్థిస్తుందని ఆయన తెలిపారు. ఈ ఏడాదిలో మోదీట్రంప్ మధ్య ఇది మూడో ఫోన్ కాల్ కావడం గమనార్హం. ఫిబ్రవరి 2న వాణిజ్య ఒప్పందాల కోసం, మార్చి 24న పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమైనప్పుడు వీరిద్దరూ మాట్లాడుకున్నారు. తాజాగా మరోసారి చర్చలు జరపడం ద్వారా ప్రపంచ రాజకీయాల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్‌పై దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో నెలకొన్న అనిశ్చితిని తొలగించడానికి ఈ చర్చలు దోహదపడతాయని భావిస్తున్నారు.

## బాయిలర్ పేలుడుతో 13 మంది దుర్మరణం

- ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం.. వేదాంత పవర్ ప్లాంట్‌లో సంభవించిన భారీ పేలుడు
- 40 మందికి పైగా కార్మికులకు తీవ్ర గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న అధికారులు

**శక్తి :** ఛత్తీస్‌గఢ్‌లోని శక్తి జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. సింగితారి గ్రామంలో ఉన్న వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ బాయిలర్ ఒక్కసారిగా పేలిపోవడంతో 10 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ప్లాంట్‌లో వందలాది మంది కార్మికులు విధుల్లో ఉన్నట్లు సమాచారం. పేలుడు ధాటికి ప్లాంట్‌లోని ఒక విభాగం పూర్తిగా ధ్వంసం కావడమే కాకుండా, పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పొగ కమ్ముకోవడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఈ దుర్ఘటనలో 40 మందికి పైగా కార్మికులు గాయపడగా, వారిని వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని వైద్య వర్గాలు వెల్లడించాయి. సమాచారం అందిన వెంటనే అత్యవసర సహాయక బృందాలు, జిల్లా యంత్రాంగం ఘటనా స్థలానికి చేరుకుని శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. ప్రమాదంపై స్పందించిన స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాయిలర్ పేలడానికి గల సాంకేతిక కారణాలు లేదా ప్లాంట్ యాజమాన్యం నిర్లక్ష్యం ఏదైనా ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. పవర్ ప్లాంట్ వద్ద ఉద్రిక్తత నెలకొనకుండా భారీగా పోలీసు బలగాలను మోహరించారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం మరియు యాజమాన్యం నుంచి అందాల్సిన సాయంపై అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారు.

## భిక్షం తక్కువైందని కత్తితో దాడి

- రూ. 5 నాణెం ఇచ్చాడని వీరంగం
- సహాయం చేయబోయిన వ్యాపారిపైనే హత్యాయత్నం

సిద్దిపేట టైమ్స్, మహబూబాబాద్, ఏప్రిల్ 14

సహాయం కోరిన యాచకుడికి మానవత్వంతో భిక్ష వేసిన ఓ వ్యాపారికి ఊహించని అనుభవం ఎదురైంది. అడిగినంత ఇవ్వలేదని కోపంతో ఆ యాచకుడు ఏకంగా కత్తితో యజమానిపైనే దాడికి దిగిన ఘటన జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై కలకలం రేపింది. పట్టణంలోని మెయిన్ రోడ్డులో శ్రీనివాస్ అనే వ్యక్తి తన దుకాణంలో పనుల్లో నిమగ్నమై ఉండగా, ఒక యాచకుడు వచ్చి దీనంగా సహాయం కోరాడు. జాలిపడిన శ్రీనివాస్ తన వద్ద ఉన్న ఐదు రూపాయల నాణేన్ని అతనికి ఇచ్చాడు. అయితే, ఆ చిన్న మొత్తాన్ని చూసి ఆగ్రహానికి లోనైన యాచకుడు.. "ఇంత పెద్ద షాపు పెట్టుకుని ఐదు రూపాయలే ఇస్తావా?" అంటూ యజమానితో వాగ్వాదానికి దిగాడు. శ్రీనివాస్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినకుండా రోడ్డుపై వీరంగం సృష్టించాడు. గొడవ పెద్దదవుతున్న క్రమంలో యాచకుడు ఒక్కసారిగా తన సంచిలో ఉన్న పదునైన కత్తిని తీసి శ్రీనివాస్‌పైకి దూసుకెళ్లాడు. ఒక్క క్షణం షాక్‌కు గురైన శ్రీనివాస్ వెంటనే తేరుకుని పక్కకు తప్పుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఆయన కేకలు విన్న చుట్టుపక్కల వ్యాపారులు, బాటసారులు వెంటనే స్పందించి ఆ యాచకుడిని పట్టుకుని బంధించారు. సమాచారం అందుకున్న మహబూబాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి మానసిక స్థితి సరిగ్గా లేకపోవడం వల్ల ఇలా ప్రవర్తించాడా లేక ఉద్దేశపూర్వకంగానే దాడికి ప్లాన్ చేశాడా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. "సహాయం చేయబోతే ప్రాణాల మీదకు తీసుకురావడం దారుణమని, ఇలాంటి ఘటనలతో ఎవరికి సహాయం చేయాలన్నా భయం వేస్తోంది" అని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# లోక్‌సభ సీట్లు 850

- మహిళా కోటాకు రంగం సిద్ధం!
- రాష్ట్రాలకు 815, యూటీలకు 35 స్థానాలు
- 2011 జనాభా లెక్కలే ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ
- అసెంబ్లీల్లోనూ 33 శాతం మహిళా రిజర్వేషన్లు
- సర్వాధికారాలతో 'కమిషన్' ఏర్పాటు
- రిజర్వేషన్ల పునర్వ్యవస్థీకరణకు ముసాయిదా సిద్ధం



**న్యూఢిల్లీ :** మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా లోక్‌సభ సీట్లు భారీగా పెంచేందుకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించిన మూడు కీలక ముసాయిదా బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు పంపిణీ చేసింది. ఒకటి.. మహిళా కోటా అమలుకు వీలుగా లోక్‌సభ సీట్లను ప్రస్తుతం ఉన్న 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు. పెరిగే స్థానాల్లో 815 సీట్లు రాష్ట్రాల నుంచి, 35 సీట్లు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఉండేలా ఈ బిల్లులో ప్రతిపాదించారు. రెండోది.. 2011 నాటి జనాభా గణాంకాల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిపేందుకు వీలు కల్పించే బిల్లు. మూడోది.. శాసనసభలను కూడా కలిగి ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ, జమ్ముకశ్మీర్, పుదుచ్చేరిల్లో కూడా 33 శాతం కోటా అమలుకు వీలు కల్పించే బిల్లు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు గురువారం నుంచి జరుగుతాయనగా.. సోమవారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం ఎంపీలకు ఈ బిల్లుల ముసాయిదాలను పంపిణీ చేసింది. డీలిమిటేషన్‌లో భాగంగా ప్రతి రాష్ట్రంలోనూ 50 శాతం సీట్లు పెంచుతామని, ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని బీజేపీ నేతలు, మంత్రులు కొద్దిరోజులుగా విస్తృతంగా ప్రచారం చేశారుగానీ.. ఈ బిల్లుల్లో ఎక్కడా ఆ ప్రస్తావన లేదు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్టు మాత్రమే బిల్లులో పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరగాలని పేర్కొన్నారు. అయితే.. సీట్లకు సంబంధించి రాష్ట్రాలవారీగా తుది స్థానాల సంఖ్యను డీలిమిటేషన్ కమిషనే నిర్ణయిస్తుంది కాబట్టి బిల్లులో నిర్ణీత శాతాన్నిగానీ, సంఖ్యనుగానీ ప్రత్యేకంగా పేర్కొనలేదని ఎన్డీయే వర్గాలు వెల్లడించాయి. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేపట్టడం వల్ల లోక్‌సభ స్థానాల పరంగా రాష్ట్రాల బలాబలాల్లో చాలా తేడాలు వచ్చే అవకాశం ఉందని 'బార్ అండ్ బెంచ్' ఒక కథనంలో విశ్లేషించింది. ఏదేమైనా.. ఐదు దశాబ్దాలుగా స్తంభించిపోయిన నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు, మహిళా కోటాకు రంగం సిద్ధం కావడంతో రాజకీయాల్లో కొత్త సమీకరణలు చోటుచేసుకోనున్నాయి. 2026లో జరిగే జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేపట్టాలంటే ఆలస్యమవుతుంది కాబట్టి.. అప్పటిదాకా ఆ ప్రక్రియను వాయిదా వేయలేం కాబట్టి.. ఇప్పటికే జరిగిన (2011) జనగణన ప్రకారమే డీలిమిటేషన్ ప్రక్రియను నిర్వహించాలని నిర్ణయించినట్లు కేంద్రం ముసాయిదా బిల్లులో పేర్కొంది. ప్రతి జనగణన తర్వాత లోక్ సభ సీట్లను సర్దుబాటు చేయాలని రాజ్యాంగంలోని 82వ అధికరణలో పేర్కొన్న నిబంధనను తొలగించింది. ఇకపై ఏ జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలనే విషయాన్ని పార్లమెంటే నిర్దేశిస్తుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటవుతుందని బిల్లులో పేర్కొంది. రాష్ట్రాలవారీగా సీట్లను కేటాయించడం, నియోజకవర్గాల సరిహద్దులను తిరిగి రూపొందించడం, ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు రిజర్వేషన్లు కేటాయించడం వంటి బాధ్యతలను కమిషన్‌కు అప్పగిస్తారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు మూడోవంతు సీట్లు కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ కోటాలకు కూడా ఇది వర్తిస్తుందని బిల్లులో పేర్కొన్నారు. ఇక, డీలిమిటేషన్ కమిషన్‌కు చైర్మన్‌గా సుప్రీంకోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి సారథ్యం వహిస్తారు. భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ (లేదా ఆయన ప్రతినిధి), సంబంధిత రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఇందులో సభ్యులుగా ఉంటారు. తాజా జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాలకు లోక్‌సభ స్థానాల కేటాయింపు, అసెంబ్లీ స్థానాల సంఖ్య సర్దుబాటు చేయడం కమిషన్ ప్రాథమిక విధి. విభజన ప్రక్రియలో కమిషన్‌కు సహాయపడేందుకు ప్రతి రాష్ట్రం నుంచి పది మంది 'అసోసియేట్' సభ్యులను నియమిస్తారు. వీరిలో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలు ఉంటారు. అయితే, వీరికి నిర్ణయాలపై ఓటు వేసే/సంతకం చేసే అధికారం ఉండదు. కేవలం సలహాలు, సూచనలకే వీరు పరిమితం. కమిషన్ చైర్మన్ లేదా సభ్యుల పదవుల్లో ఖాళీలు ఏర్పడితే, చట్టంలోని నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం వాటిని వెనువెంటనే భర్తీ చేస్తుంది. బిల్లు ప్రకారం.. కమిషన్ తన విధివిధానాలను స్వయంగా రూపొందించుకుంటుంది. సాక్షులను విచారించడం, పత్రాలను తెప్పించుకోవడం వంటి విషయాల్లో దీనికి సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయి. నిర్ణయాల్లో బేధాభిప్రాయాలు వస్తే మెజారిటీ సభ్యుల మాటే చెల్లుబాటు అవుతుంది. కమిషన్ సభ్యులు.. నియోజకవర్గాల విభజనలో భౌగోళిక సామీప్యత, పరిపాలన సౌలభ్యం, ప్రజా రవాణాను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రతిపాదనలను గెజిట్‌లో ప్రచురించాక, ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరిస్తారు. దీనికోసం బహిరంగ విచారణలు నిర్వహిస్తారు. కమిషన్ ఇచ్చే తుది ఉత్తర్వులకు చట్టబద్ధమైన రక్షణ ఉంటుంది. గెజిట్‌లో ప్రచురించిన తర్వాత వీటిని ఏ కోర్టులోనూ ప్రశ్నించడానికి వీలుండదు. అయితే, కొత్త ఉత్తర్వులు వచ్చినప్పటికీ.. ప్రస్తుతం ఉన్న సభలు రద్దయ్యే వరకు పాత నియోజకవర్గాలే కొనసాగుతాయి. మధ్యలో వచ్చే ఉప ఎన్నికలు కూడా పాత పద్ధతిలోనే జరుగుతాయి. ముద్రణ దోషాలు, జిల్లాల పేర్లు మారినప్పుడు అవసరమైన చిన్నపాటి సవరణలు చేసే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉంటుంది. నియోజకవర్గ సరిహద్దులను మాత్రం మార్చకూడదు. పునర్విభజన వ్యవహారాల్లో ప్రస్తుతం అమల్లో ఉన్న ఇతర చట్టాల కంటే, ఈ కొత్త చట్టానికే సర్వాధికారాలు ఉంటాయని కేంద్రం స్పష్టం చేసింది. కొత్త చట్టం అమల్లోకి వస్తే.. ఇప్పటివరకు అమలులో ఉన్న 'నియోజకవర్గాల పునర్విభజన చట్టం, 2002' రద్దవుతుంది. నియోజకవర్గాల సరిహద్దులను నిర్ణయించేటప్పుడు కమిషన్ కొన్ని కఠినమైన నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. నదులు, కొండలు వంటి సహజ సరిహద్దులు, జిల్లాల సరిహద్దులు, రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకోవాలి. అలాగే.. అసెంబ్లీపార్లమెంటు అనుసంధానం కోసం బిల్లులో ఒక కీలక అంశాన్ని పొందుపరిచారు. అదేంటంటే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పూర్తిగా ఏదో ఒక పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చేలా చూడాలి. ఒకే ఎమ్మెల్యే సీటు రెండు ఎంపీ సీట్లలోకి రాకూడదు. ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న చోట రిజర్వేషన్లు కల్పించాలి. ఎస్టీల విషయంలో వారి జనాభా అత్యధికంగా ఉన్న ప్రాంతాలకే ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం పేర్కొంది

## నియోజకవర్గాల పునర్విభజన.. తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు

- అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 179కి పెంపు
- 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన సీట్ల కేటాయింపు
- రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలకు భారీ లబ్ధి
- మహిళా రిజర్వేషన్లతో మారనున్న అభ్యర్థుల సమీకరణలు

మదూరి శ్రీరామ్, సిద్దిపేట టైమ్స్, ఏప్రిల్ 14

తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు మరియు మహిళా రిజర్వేషన్ బిల్లులు పార్లమెంటు ఆమోదం పొందితే రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ స్థానాల సంఖ్య 179కి పెరగనుండటంతో రాజకీయ సమీకరణల్లో భారీ మార్పులు రానున్నాయి. ఈ పెంపుదల ప్రధానంగా ఉమ్మడి జిల్లాల జనాభా ప్రాతిపదికన జరగనుంది. సీట్ల పునర్విభజనకు 2011 నాటి జనాభా లెక్కలను ప్రామాణికంగా తీసుకోనున్నారు. ఆ సమయంలో రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఈ ప్రక్రియ ద్వారా అత్యధిక ప్రయోజనం చేకూరనుంది. రంగారెడ్డి జిల్లాలో ప్రస్తుతం ఉన్న 14 స్థానాలకు అదనంగా మరో 9 సీట్లు పెరిగి మొత్తం 23కి చేరే అవకాశం కనిపిస్తోంది. రంగారెడ్డి తర్వాత మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాలు గణనీయంగా లబ్ధి పొందనున్నాయి. ఈ రెండు జిల్లాల్లో ఏడేసి చొప్పున కొత్త అసెంబ్లీ స్థానాలు పెరిగే సూచనలు ఉన్నాయి. జనాభా నిష్పత్తి ప్రకారం సుమారు 5.83 లక్షల మందికి ఒక నియోజకవర్గం చొప్పున కేటాయిస్తే, ఈ మూడు జిల్లాలు భవిష్యత్తులో ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలక పాత్ర పోషించనున్నాయి. మిగిలిన ఉమ్మడి జిల్లాల్లోనూ సీట్ల సంఖ్య గణనీయంగా పెరగనుంది. కరీంనగర్‌లో 6 నుంచి 7, వరంగల్ మరియు నల్గొండ జిల్లాల్లో ఆరేసి చొప్పున స్థానాలు పెరిగే అవకాశం ఉంది. మెదక్, ఖమ్మం జిల్లాల్లో ఐదు, ఆదిలాబాద్‌లో నాలుగు నుంచి ఐదు, నిజామాబాద్‌లో నాలుగు కొత్త స్థానాలు ఏర్పాటయ్యే వీలుంది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ అల్లికలు కొత్త పుంతలు తొక్కనున్నాయి. కేవలం సీట్ల పెంపు మాత్రమే కాకుండా, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి వస్తే పోటీ చేసే అభ్యర్థుల లెక్కలు పూర్తిగా తారుమారవుతాయి. ప్రస్తుతం అసెంబ్లీలో కేవలం 10 మంది మహిళా ఎమ్మెల్యేలు మాత్రమే ఉండగా, రిజర్వేషన్లు అమలైతే ఈ సంఖ్య 60కి చేరుతుంది. దీంతో ఇన్నాళ్లూ పురుష ఆధిపత్యం ఉన్న స్థానాల్లో మహిళలు అనివార్యంగా రంగ ప్రవేశం చేయాల్సి ఉంటుంది. నియోజకవర్గాల మార్పులు, చేర్పుల వల్ల ప్రస్తుత కీలక నేతలు తమ స్థానాలను కోల్పోయే ప్రమాదం ఉంది. రిజర్వ్డ్ స్థానాలుగా మారే నియోజకవర్గాల్లోని నేతలు వేరే ప్రాంతాలకు వలస వెళ్లడం లేదా తమ కుటుంబ సభ్యులైన మహిళలను రాజకీయాల్లోకి తీసుకురావడం వంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చు. ఇది అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు సవాలుగా మారనుంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో సీట్ల సంఖ్య పెరగడం, అందులో మహిళలకు ప్రాతినిధ్యం దక్కడం వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా మజ్లిస్, బీజేపీ వంటి పార్టీల నుంచి కూడా మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం ఉంది. మొత్తానికి 2011 జనాభా లెక్కలే రాబోయే ఎన్నికల్లో ప్రధాన 'గేమ్ ఛేంజర్'గా మారబోతున్నాయి.

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

- జనాభా నియంత్రణ పాటిస్తే సీట్లు తగ్గిస్తారా?
- మహిళా రిజర్వేషన్ల సాకుతో దక్షిణాది కోటాను తగ్గించే కుట్ర
- దేశాభివృద్ధికి బాబాసాహెబ్ మార్గదర్శనం
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో అందరికీ సమాన విద్య
- అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్, ఏప్రిల్ 14

డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసే కుట్ర చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం లోయర్ ట్యాంక్ బండ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడుతూ.. కేంద్రంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "కేంద్రం ఆదేశాల మేరకు జనాభా నియంత్రణ పాటిస్తే, ఇప్పుడు ఆ జనాభానే ప్రాతిపదికగా తీసుకుని దక్షిణాది రాష్ట్రాల సీట్లను తగ్గించాలని చూడటం ఎంత వరకు సమంజసం?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో ఎస్సీ, ఎస్టీ, బడుగు వర్గాలకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతోందని, ఈ చిన్న లెక్క కేంద్ర మంత్రులకు తెలియదా అని నిలదీశారు. తెలంగాణకు జరుగుతున్న ఈ నష్టంపై తాము ఇప్పటికే గట్టిగా అభ్యంతరం వ్యక్తం చేశామన్నారు. గత ప్రభుత్వం కులాల వారీగా పాఠశాలలను ఏర్పాటు చేసి సమాజంలో విభజన తెస్తే, తమ ప్రభుత్వం 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూల్స్' ద్వారా అందరికీ సమానమైన, నాణ్యమైన విద్యను అందిస్తోందని సీఎం స్పష్టం చేశారు. విద్యతోనే వ్యక్తితో పాటు దేశం అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తమ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన అతి తక్కువ కాలంలోనే 67 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, అందులో 87 శాతం ఉద్యోగాలు బడుగు, బలహీన వర్గాలకే దక్కాయని సీఎం గుర్తు చేశారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఏకైక ప్రభుత్వం తెలంగాణదేనని కొనియాడారు. గత పదేళ్ల విధ్వంసం, అప్పులను సరిదిద్దుకుంటూ తాము ముందుకు వెళ్తుంటే, కొందరు కుట్రలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూస్తున్నారని, అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. గాంధీ, అంబేద్కర్లు దేశానికి రెండు కళ్ల వంటి వారని, వారి మార్గదర్శకత్వంలో బలమైన భారత్ నిర్మాణానికి కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.








## రాయపోల్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వ్యంలో ఉచిత వైద్య శిబిరం

- 250 మందికి ఆధునిక వైద్య పరీక్షలు.... ప్రజలకు ఆరోగ్య అవగాహన..

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాయపోల్ మండల కేంద్రంలో 41వ కుంజర యాత్రలో భాగంగా ఘనంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని విమలాకర్ ఫౌండేషన్ మరియు కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ సంయుక్తంగా, రాయపోల్ గ్రామపంచాయతీ మరియు సిద్దిపేట జిల్లా అభివృద్ధి మరియు సమన్వయ దిశా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సందర్భంగా గ్రామంలోని సుమారు 250 మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. రక్త పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్, 2డి ఈకో, గుండె, కిడ్నీ, లివర్ మరియు క్యాన్సర్ సంబంధిత పరీక్షలు నిర్వహించి, సుమారు 20 వేల రూపాయల విలువైన వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు. డాక్టర్ విమలాకర్ రెడ్డి నేతృత్వంలోని వైద్యుల బృందం ప్రజలకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిస్థితులపై సూచనలు, సలహాలు అందించారు. జిల్లా దిశా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరింతగా నిర్వహించి పేద ప్రజలకు తోడ్పాటు అందించాలని సూచించారు. అలాగే ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి, చిన్న సమస్యలు వచ్చినప్పుడే వైద్యులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ విమలాకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన రోగాలను ముందుగానే గుర్తించే పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విమలాకర్ ఫౌండేషన్ వైద్య బృందం, టెక్నీషియన్లు, రాయపోల్ గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉపసర్పంచ్ అనుమంతు రాజు, వార్డు సభ్యులు, జిల్లా దిశా కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుర్రం తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**-దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**
**-రోడ్డు ప్రమాదాలను తగ్గించాలన్న ఉద్దేశంతోనే ఆరైవ్-ఆలైవ్ ప్రభుత్వ నినాదం నినాదం**
**-భూత్పూర్, అమిస్తాపూర్ లలో ప్రజా పాలనా - ప్రగతి ప్రణాళిక**
**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరాలన్నదే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్, అమిస్తాపూర్ లలో మంగళవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రతపై అవగాహనతో పాటు ట్రాఫిక్ నియమాల పాటింపు, హెల్మెట్, సీటు బెల్టు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. ప్రధానంగా బైకర్స్ ఖచ్చితంగా హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. వాటి వల్ల గణనీయంగా ప్రమాదాలను





తగ్గించ వచ్చన్నారు. పోలీస్ శాఖ వారు ముఖ్యంగా మైనర్ల డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారు రోడ్డు భద్రతకు సంబంధించి నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహించిన బైక్ ర్యాలీలో కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూఎస్ ట్రేడ్ డీల్ చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన ఇందిర పార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణవర్ధన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్, మాజీ ఎంపీపీ శేఖర్ రెడ్డి, భూత్పూర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఫ్రోజ్ లతోపాటు ఆయా గ్రామాల సర్పంచులు, మునిసిపాలిటీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

**- ఆయన అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిద్దాం**
**- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు**
**- నివాళులర్పించిన కలెక్టర్ ప్రతి మాసింగ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు**
**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 14**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
అన్నా రు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాందాస్ చౌరస్తాలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ , ఎస్పీడీ.వి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, షెడ్యూల్ కులముల మార్గదర్శకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రపంచంలో చిన్న చిన్న దేశాలు సాధించని స్వేచ్ఛ భారతదేశం సాధించిందంటే అది డాక్టర్ అంబేద్కర్ కృషి అన్నారు. అన్నిదేశాలనుండి స్వీకరించిన అంశాలతో రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, మేధావుల ఆలోచనల వలననే మనం ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు. ఉన్నత భావాలతో రచించిన రచనలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొని, జీవితాలను ప్రభావితం చేశాయన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం స్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించిందని, సమాజంలో ప్రజలందరూ ఆనందంగా జీవించేందుకు రాజ్యాంగం దోహదపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి,ఎస్సీ



కార్పొరేషన్ అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఎఫ్ ఓ జో.జి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రకాష్ రావు, అంబేద్కర్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్ , వైస్ చైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శి నాగరాజు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం..

**- డిప్యూటీ స్పీకర్ యం.పద్మ దేవేందర్ రెడ్డి..**
**- మెదక్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..**
**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 14**

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అపారమని కొనియాడారు. దేశ స్వపరిపాలనకు ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దూరదృష్టి గల నాయకుడని తెలిపారు.
రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ సచివాలయానికి ఆయన పేరు పెట్టడంతో పాటు, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు.
భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.అంబేద్కర్ ఆశయాలతో నవ సమాజ నిర్మాణానికి కృషి కొనసాగిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు,న్యాయవాది జీవన్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు దీపక్ కుమార్,సంధ్య నవీన్, ఉదయ్



కుమార్,గౌస్,సోహెల్, జుబేర్ అహ్మద్, మహిళా నాయకురాలు అంకం.చంద్రకళ రాధ,నాయకులు, కిష్ట గౌడ్, అంజ గౌడ్, కిష్టయ్య, విశ్వం,లింగా రెడ్డి, ప్రభు రెడ్డి,కిషన్, మాయ. మల్లేశం, ఆర్కే శ్రీనివాస్, ఏనుగుల రాజు, సునీల్,రవి లక్ష్మీనారాయణ, దశరథం,ఇందాద్,సంతోష్ ,వెంకట్,ఆంజనేయులు, ప్రభాకర్ ,లక్ష్మణ్,కిషన్,మోహన్,ఇస్మాయిల్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు కొమరవెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతనే కాకుండా సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం అనే విలువలను సమాజానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. పేదలు దళితులు అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, సనాది భాస్కర్, జనగాం శ్రీకాంత్ గౌడ్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, సార్ల లింగం, చెరుకు రమణారెడ్డి, ఏర్పుల రాజు, ఏదుల గణేష్, గజ్జ అశోక్, ఏర్పుల శ్రీను, బాల నర్సు, చింతల పరుశరాములు, చింతల రమేష్ గ్రామపంచాయతీ పాలకవర్గం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.





## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**-దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్**
**-భూత్పూర్, అమిస్తాపూర్ లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాలు**
**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ అమిస్తాపూర్ లలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతగానో సంతోషకరంగా ఉందన్నారు. అన్ని వర్గాలకు సమ హక్కులను కల్పిస్తూ అంబేద్కర్ రాజ్యాంగం రచించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన, చారిత్రాత్మకమైన ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా అమిస్తాపూర్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ పార్కును ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అలాగే భూత్పూర్ పట్టణంలో చలివేంద్రాన్ని కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కౌకుంట్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**-నివాళులు అర్పించిన సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్**
**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్లలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్ మాట్లాడుతు సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని అని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చాయతీ కార్యదర్శి బుచ్చన్న, వార్డు సభ్యులు సురేందర్,బంటునాగన్, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు,గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులు ప్రారంభం

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట ఏప్రిల్ 14**

నిజాంపేట మండల పరిధిలో కాసింపూర్ తాండ నూతన గ్రామపంచాయతీ లో మంగళవారం గ్రామ సర్పంచ్ రామచందర్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత మొట్టమొదటిగా ఉపాధి హామీ పనులు ప్రారంభించామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వందరోజుల పనిలో భాగంగా ఉపాధి హామీ కూలీలకు పని కల్పిస్తుందన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రమేష్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, వార్డు సభ్యులు రాజు, ధరావత్ జ్యోతి,మహిపాల్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై గుంతలు పూడ్చివేత

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట ఏప్రిల్ 14**

నిజాంపేట నుండి జడ్చరుతాండ వెళ్లే రోడ్డుపై ఉన్న గుంతల వల్ల ఇద్దరు వ్యక్తులు మరణించడం జరిగింది. ఈ రోడ్డులో ప్రమాదాలు జరగకుండా అట్టి గుంతలను మంగళవారం నిజాంపేట ఎస్సై రాజేష్, జడ్చరుతాండ సర్పంచ్ బాబు నాయక్ ఆధ్వర్యంలో వాటిని పూడ్చి వేయడం జరిగింది. విషయాన్ని గమనించి మండల ప్రజలు కూడా గ్రామాలలోని రోడ్లపై గల గుంతలను పూడ్చి ప్రమాదాలను నివారించగలరని నిజాంపేట పోలీస్ శాఖ పక్షాన తెలియజేశారు



# బుల్లెట్ నడిపిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

**సిద్దిపేట న్యూస్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని భూత్పూర్ మండలంలో మంగళవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) బుల్లెట్ బండి నడిపి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలలోఎమ్మెల్యే జిఎంఆర్ బుల్లెట్ నడిపి జోష్ నింపారు.పోలీసులు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై హెల్మెట్ ధరించి కాసేపు బుల్లెట్ బండి నడిపారు. ఎమ్మెల్యే జిఎంఆర్ బుల్లెట్ బండి నడపడంతో అందరూ ఆయనను ఆసక్తిగా గమనించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే జిఎంఆర్ బుల్లెట్ బండి నడుపుకుంటూ అందరితోపాటు వెళ్లారు.

# రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్న దేవరకద్ర విద్యార్థిని వడ్ల నిత్య

**-వడ్ల నిత్యను అభినందించిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు**

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**




మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి చెందిన దేవరకద్ర పట్టణ జర్నలిస్టు సంఘం గౌరవ అధ్యక్షుడు రమేష్ చారి,మాధురి దంపతుల కూతురు వడ్ల నిత్య మంగళవారం హైదరాబాద్ బాద్ లో రాష్ట్రస్థాయి అవార్డు అందుకుంది. విద్యార్థిని నిత్య మహబూబ్ నగర్ లోని సంస్కార్ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. అయితే ఇటీవల హైదరాబాద్ లో అభ్యాస అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు నిత్య పాల్గొని రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి సాధించింది. దీంతో వడ్ల నిత్యకు హైదరాబాద్ లో ఈ రాష్ట్రస్థాయి అవార్డును అందజేశారు. రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న విద్యార్థి నిత్యను పాఠశాల ఉపాధ్యాయులతోపాటు దేవరకద్ర పట్టణ ప్రజలు అభినందించారు.



# రోడ్డు ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 14**

రోడ్డు ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలే తక్షణ కర్తవ్యంగా భావించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,ఎస్పీడీవి శ్రీనివాసరావు. అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ముందు నేషనల్ హైవే 765DG రోడ్డు మరమ్మతులు, ప్రాంతాన్ని కలెక్టర్, ఎస్పీ నేషనల్ హైవే అధికారులు, పోలీస్ యంత్రాంగంతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నేషనల్ హైవే అధికారులకు పలు .సూచనలు చేస్తూ త్వరితగతిన మరమత్తుల పనులు పూర్తి చేసి తుది రూపు తీసుకువచ్చి పునరుద్ధరించాలని, వాహన చోదకులకు, సురక్షిత ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు వేగాన్ని నియంత్రించే రక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాల నివారణ లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ,రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి , నేషనల్ హైవే డి.ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.



# అతివేగం , నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు

**- చిన్న జాగ్రత్తలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి**
**- బైక్ పై ఉన్నవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు విధిగా సీటు బెల్ట్ ధరించాలి**
**- రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ కార్యక్రమం, సెల్ఫీ పాయింట్, ఓపెనింగ్**
**- రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలి**
**- కలెక్టర్ ప్రతిమా సింగ్ , జిల్లా ఎస్పీ**
**- డీ.వి శ్రీనివాసరావు**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 14**

ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రాందాస్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ పై జిల్లా అధికారులు, ఆటో డ్రైవర్స్, విద్యార్థుల సమక్షంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించిన అనంతరం, సెల్ఫీ పాయింట్, ప్రారంభించారు .ఈ సందర్భంగా రోడ్డు భద్రత సేఫ్టీ కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అతివేగం నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు జాగ్రత్తలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలనిప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం తీసుకునే జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉంటామన్నారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామానికి రోడ్డు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామ సభలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు.. పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ, రవాణా శాఖ అధికారులు.. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణాల కంటే ఏది విలువైంది కాదని చిన్న చిన్న జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. గ్రామాల్లో అత్యవసర వేళ సంప్రదించాల్సిన అంబులెన్స్, పోలీసుల నెంబర్ పై అవగాహన కల్పించాలని సూచించారు.అందరి భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని.. ప్రతి ఒక్కరూ రోడ్డుపైకి వచ్చినప్పుడు బాధ్యతతో మెలగాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, మునిసిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీఎస్పీ ప్రసన్న కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి అధికారి డిఆర్డిఓ శ్రీనివాసరావు, నేషనల్ హైవే డి.ఈ ప్రవీణ్ రెడ్డి ఈఏ ఈ.ఈ కరుణ, తదితరులు పాల్గొన్నారు.









# వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా వడ దెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్యలు చేపట్టాలి

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**సిద్ది పేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 14**

వేసవి కాలంలో తీవ్ర వడగాలులు (Heat Wave) నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వడదెబ్బ కారణంగా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడకుండా ఉండేందుకు జిల్లా పరిపాలన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో తాగునీటి సరఫరా, చలివేంద్రాల ఏర్పాటు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు మరియు ORS నిల్వలు, బహిరంగ ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా కార్మికులు, వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు వంటి సున్నిత వర్గాల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచించారు. పుష్కలంగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. అలాగే, జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు, మార్కెట్లు, పనిస్థలాల్లో తాగునీరు నీడ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. వడగాలుల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**☐ వడగాలుల ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యం**
**ప్రజలను వడదెబ్బ (Heat Stroke) నుండి రక్షించడం**
**ముందస్తు చర్యల ద్వారా అనారోగ్యం, మరణాలు తగ్గించడం**
**అన్ని శాఖలు కలిసి పని చేయడం**
**☐ ఆరోగ్య శాఖ ముఖ్య చర్యలు**
**డాక్టర్లు, ANMs, ఆశా వర్కర్లకు శిక్షణ ORS, మందులు అందుబాటులో ఉంచడం**
**వడదెబ్బ లక్షణాలు గుర్తించడం & చికిత్స**
**ప్రజలకు అవగాహన కార్యక్రమాలు**
**ప్రమాదంలో ఉన్నవారు:**
**☐ ప్రజలకు సౌకర్యాలు**
**చల్లటి తాగునీరు (చలివేంద్రాలు) ఏర్పాటు**
**షెల్టర్లు, కూలింగ్ సెంటర్లు ఏర్పాటు**
**పార్కులు, పబ్లిక్ ప్రదేశాలు తెరిచి ఉంచడం**
**పేదలకు నీటి పంపిణీ**
**☐ కార్మికుల కోసం**
**పనిస్థలాల్లో నీడ, నీరు, ORS**
**మధ్యాహ్నం వేడి సమయంలో పని తగ్గించడం**
**అవగాహన శిబిరాలు**
**☐ రవాణా శాఖ చర్యలు**
**బస్ స్టాండ్లలో నీరు, నీడ**
**మధ్యాహ్నం (12–4) బస్సుల పరిమితి**
**డ్రైవర్లు, కండక్టర్లకు రక్షణ**
**ప్రయాణికులకు ఆరోగ్య సదుపాయాలు**
**☐ పాఠశాలలు**
**బహిరంగ తరగతులు నిలిపివేత**
**తాగునీరు, ఫ్యాన్లు, కూలర్లు**
**వేడి సమయంలో పని గంటల మార్పు**
**☐ వ్యవసాయం & ఇతర శాఖలు**
**రైతులకు సహాయం**
**పశువులకు చల్లదనం సదుపాయాలు**
**నీటి సరఫరా పర్యవేక్షణ**
**☐ వడదెబ్బ లక్షణాలు**
**అధిక జ్వరం (104☐F పైగా)**
**తలనొప్పి, తల తిరగడం**
**వాంతులు**
**చెమట తగ్గడం**
**గుండె వేగంగా కొట్టుకోవడం**
**☐ డీహైడ్రేషన్ లక్షణాలు**
**నోరు ఎండిపోవడం**
**దాహం**
**మూత్రం తగ్గడం**
**తల తిరగడం**
**☐ చేయవలసినవి**
**నీరు ఎక్కువగా తాగాలి**
**చల్లని ప్రదేశాల్లో ఉండాలి**



**తెలుపు/పత్తి దుస్తులు ధరించాలి**
**గొడుగు/టోపీ వాడాలి**
**మజ్జిగ, ORS తీసుకోవాలి**
**☐ చేయకూడనివి**
**ఎండలో ఎక్కువసేపు ఉండకూడదు**
**నలుపు, మందపాటి దుస్తులు వేసుకోకూడదు**
**నీరు తక్కువగా తాగకూడదు**
**వడదెబ్బ వచ్చినవారిని ఆలస్యం చేయకూడదు**
**☐ వడదెబ్బ వచ్చినప్పుడు ఏమి చేయాలి?**
**వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకెళ్లాలి**
**చల్లటి నీటితో శరీరం చల్లబరచాలి**
**ORS ఇవ్వాలి**
**పరిస్థితి మెరుగుపడకపోతే ఆసుపత్రికి తరలించాలని మంగళ వారం ఒక ప్రకటన తెలిపారు.**

# రాజ్యాంగ హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల్లో ఎస్సై రాజేష్**
**- సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా**

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట ఏప్రిల్ 14**



మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో మంగళవారం రాజ్యాంగ సృష్టికర్త, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 135వ జయంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎస్సై బాలరాజు, స్థానిక సర్పంచ్ స్రవంతి రాజేందర్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే తాను ఎస్ఐ పదవిలో కొనసాగుతున్నానని ఎస్ఐ బాలరాజు తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతో ముందు చూపుతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రచించారని పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కులు అందరికీ కల్పించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాలరాజు, సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా, ఉప సర్పంచ్ బాబు నాయక్, గ్రామ కార్యదర్శి ధనలక్ష్మి,వార్డు సభ్యులు బిల్లం మల్లారెడ్డి, మనవ, సందీప్ కుమార్, మైలారం బాబు, భారతి, శని శెట్టి సందీప్ కుమార్ గుప్తా, మైలారం లావణ్య, కాట్రియాల రిబుక, మైలారం శ్యామల, మాజీ సర్పంచ్ మైలారం శ్యామ్, బిక్షపతి, కట్ట డాక్టర్ చంద్రం,అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మైలారం బాబు, ఉపాధ్యక్షులు కమల్, రాగిశెట్టి ప్రశాంత్, క్యాషియర్ మైలారం శ్రీధర్, రాజు, భాను, శ్రీకాంత్,స్వామి, రవి కిషన్,తదితరులు పాల్గొన్నారు



# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..

**ఆర్టిజన్ సమ్మెకు మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి మద్దతు..**

**సిద్ధిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 14**

విద్యుత్ ఆర్టిజెన్స్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.మెదక్ జిల్లాలో గత 7 రోజులుగా కొనసాగుతున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మెలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ తరఫున కార్మికులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, విద్యుత్ కార్మికుల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని కోరారు.ఇప్పటికే వారం రోజులుగా సమ్మె కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. కార్మికులు ఏపీఎస్ఈబీ నిబంధనలను యథాతథంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం వెంటనే కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున కార్మికులకు అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. రాష్ట్రానికి విద్యుత్ రంగం కీలకమని పేర్కొంటూ, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారు వెంటనే స్పందించి కార్మికులను చర్చలకు ఆహ్వానించాలని కోరారు.

రాష్ట్రంలో ప్రస్తుత పాలనపై విమర్శలు గుప్పించిన ఆమె, విద్యుత్ కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.కార్మికుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యకర్తమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు,న్యాయవాది జీవన్ రావు,మున్సిపల్ కౌన్సిలర్లు దీపక్ కుమార్, జుబెర్ అహ్మద్, ఉదయ్ కుమార్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, నాయకులు పూసల సంతోష్ సునీల్,ఇందాద్ మోహన్,మహిళా నాయకురాలు చంద్రకళ, రాధ , విద్యుత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.










# శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కృపతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి..

**- మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి..**

**- అంబాజీపేటలో ఘనంగా ఎల్లమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవం..**

**- సిద్ధిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 14**

రేణుక ఎల్లమ్మ అమ్మవారి కృపతో మెదక్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. మెదక్ జిల్లా శంకరంపేట్ ఆర్ మండలంలోని అంబాజీపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి 2వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో ఈ పరాభవనామ సంవత్సరంలో మంచి వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, రైతులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలుకూరి లక్ష్మారెడ్డి, డా. సత్యనారాయణ, అంబాజీపేట గ్రామ నాయకులు కొమురవెల్లి నార గౌడ్, సుంకరి చంద్ర గౌడ్, కొమురవెల్లి మల్లేష్ గౌడ్, సుంకరి ఏళ్ళ గౌడ్, సుంకరి స్వామి గౌడ్, సాన మోహన్, రాజ్ కుమార్, తాళ్ల ఈశ్వర్, సుంకరి నాగరాజు, సుంకరి ప్రభు గౌడ్, కొమురవెల్లి బన్నీ, విఠల్, నర్సింలు, మండల ముఖ్య నాయకులు, గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.







# చేర్యాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం,సిపిఐ, బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్, మాల మహానాడు తదితర సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించగా స్థానిక అంగడి బజారు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అణగారిన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆయన సేవలను మరువరాదని రానున్న తరాలకు ఆయన ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అదేవిధంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలను న్యాయవాదులు కొనియాడారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా చేర్యాల పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో భారీ ర్యాలీలు నిర్వహించారు.





# జిల్లా గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిద్దిపేట న్యూస్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ లో మంగళవారం జిల్లా గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి వారు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ జాతికి చేసిన సేవలను ఉద్దేశించి జ్ఞానం మనిషిని గొప్పవాడని చేస్తుందని చెప్పిన మహానుభావుడు అని అన్నారు. సమానత్వం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహా నేత, అణగారిన వర్గాలకు ఆశా కిరణం భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని ఆయన అన్నారు. విద్యనే ఆయుధంగా తీసుకొని సమాజంలో మార్పు తీసుకువచ్చిన మహానుభావుడు ఆయన అని అన్నారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అనే విలువలను మనకు నేర్పిన గొప్ప మేధావి అంబేద్కర్ అని అన్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమే అని నిరూపించిన ప్రేరణా త్మక వ్యక్తి ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన ఉద్యోగ సంఘం నాయకుడు గంగారం నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ రాథోడ్, జిల్లా గిరిజన ఉద్యోగుల అసోసియేట్ అధ్యక్షుడు గంగ్యా నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమంతు నాయక్, అసోసియేట్ అధ్యక్షుడు బహదూర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి ఎం.శంకర్ నాయక్, జిల్లా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శంకర్, టిఎన్జీవో ప్రధాన కార్యదర్శి చంద్రనాయక్ లతోపాటు నాగరాజు, రవి నాయక్, గిరిజన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**సిద్దిపేట్ టైమ్స్ రామయంపేట ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల అభ్యుదయ ప్రదాత కేంద్ర మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు హాజరై స్థానిక మెదక్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా బడుగు బలహీన వర్గాల కోసం కుల నిర్మూలన కోసం ఆయన పాటుపడిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, 7వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, 4వ వార్డు కౌన్సిలర్ బైరం స్వప్న కుమార్, 11వ వార్డు కౌన్సిలర్ దాకి శ్యామల స్వామి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారం, దళిత సంఘాల నాయకులు ,అంబేద్కర్ యూత్ యువజన సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# రాజ్యాంగ నిర్మాత అడుగుజాడల్లో నడుద్దాం

**- చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్.**

**- మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..**

**సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు పిలుపునిచ్చారు.భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు ఏం గంగాధర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రాధిక భూపతి రాజు కౌన్సిలర్లు, స్థానిక నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్. మాట్లాడుతూ...డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు దేశానికి చిరస్మరణీయమని తెలిపారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. సమానత్వం,సామాజిక న్యాయం సాధనలో అంబేద్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి. నరేష్ గౌడ్, కౌన్సిలర్లు ఎండి మన్సూర్ అహ్మద్, అరుణ సిద్ధిరాములు, గంట సంపత్, హరిత నర్సింగ్ రావు, శశాంక్, అవారి రాజశేఖర్, తడుపునూరి శివరామకృష్ణ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, నాయకులు బొజ్జ పవన్, సయ్యద్ ఉమర్,ఎండి ఆమెన్,ముజాంబిల్, సండే శ్రీకాంత్,షఫీ,దయాసాగర్, బాలరాజు యాదవ్,గూడూరు ఆంజనేయులు,లంబాడి దేవుల నాయక్, ప్రవీణ్, స్వరూప,దానోల భవాని,గోదాల కృష్ణ, జాయ్ జాయ్ ముర్రే, ప్రభాకర్, ప్రవీణ్ గౌడ్, పిల్లి కొట్టాల్ నాగరాజు పాల్గొన్నారు.






# కొమురవెల్లిలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

కొమురవెల్లి మండల కేంద్రంలో బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు కార్మికులు వ్యాపారులకు చల్లని నీరు అందించే ఉద్దేశంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజల సౌకర్యార్థం ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మనువాద భావజాలనికి వ్యతిరేకంగా పోరాటం

**- లౌకిక రాజ్యాంగ రక్షణే అంబేద్కర్ కు ఘన నివాళి**
**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. మల్లేశం**

సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 14
దేశ వ్యాప్తంగా పెరుగుతున్న మనువాద భావజాలనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడి లౌకిక భారత రాజ్యాంగాన్ని రక్షిస్తేనే బాబా సాహెబ్ గారికి ఘనమైన నివాళి అని సిఐటియు మెదక్ జిల్లా కార్యదర్శి అజ్జమర్రి మల్లేశం అన్నారు. మంగళవారం DR బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం లోని కేవల్ కిషన్ భవనంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాబా సాహెబ్ ఆలోచనలకూ విరుద్దంగా కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేలా దాని స్థానంలో మనువాద రాజ్యాంగం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే రాజ్యాంగ వ్యవస్థలను, దాని పునాదులను మార్చే ప్రయత్నం చేస్తుందని దేశాన్ని మత ఆధారంగా విభజిస్తుందని అన్నారు. బీజేపీ అధికారం లోకి వచ్చాక షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలపై దాడులు పెరిగాయాని ప్రభుత్వ నివేదికలు చుస్తే అర్థం అవుతుందని అన్నారు. రిజర్వేషన్ ను తొలిగించేందుకు దానిని బలహీన పర్చేలా ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేట్ కరణ, సంక్షేమ రంగం నుండి తప్పుకునేలా వ్యవహారిస్తుందని తెలిపారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని రక్షించడం, మతోన్మాద భావజాలనికి వ్యతిరేకంగా పోరాడటం, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడటం ప్రజల తక్షణ కర్తవ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ ఆలోచన విధానాన్ని, ఆయన ఆశించన సమానత్వ సమమాజాన్ని సాధించేందుకు ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు.కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానం లో 4 లేబర్ కోడులను అమల్లోకి తీసుకు వచ్చిందన్నారు.కార్మిక వర్గం లో అసమానతలు పెంచుతుందన్నారు.ఆర్థిక సమానత్వం సాధించాలని అంబేద్కర్ కోరుకుంటే ప్రస్తుత ప్రభుత్వం కార్మిక ,ఉద్యోగులను సంఘటితం కాకుండా,హక్కుల పై ప్రశ్నించకుండా ,వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు.అంబేద్కర్ స్పూర్తి తో కార్మిక ,ప్రజా,ఉద్యోగ ఆర్థిక సమానత్వం సాధించే వరకు పోరాటాలు చేస్తామన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పద్మరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నష్టం కలిగించే నూతన విద్యా విధానాన్ని అమలు ch స్తుందన్నారు.భవిష్యత్తులో ప్రజా,కార్మిక ఐక్యతను బలోపేతం చేసి ఉధృత పోరాటాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ,సహాయ కార్యదర్శి జే సంతోష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె మల్లేశం,తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా జిల్లా కోశాధికారి అజయ్,పోచన్న,శీతల్, భూషణం , గణేష్ ,వికలాంగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గ తదితరులు పాల్గొన్నారు



# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:**

నేటి యువత భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు ముందుకు సాగాలని చేర్యాల మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ, వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమ లు అన్నారు. అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వం సోదర భావం స్వేచ్ఛ అనే మూడు సూత్రాలతో సమాజాన్ని నిర్మించాలని ముందుకు సాగిన మహానుభావుడు బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి భారతీయుడు ముందుకు సాగుతూ సమానత్వ సమాజాన్ని నిర్మించడానికి కృత నిశ్చయంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు కౌన్సిలర్ నిమ్మ సుప్రజా రాజీవ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ సిబ్బంది వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# సామాజిక న్యాయం అంబేద్కర్ చూపిన మార్గం

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
సిద్దిపేట్ టైమ్స్ మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 14
భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు , అదనపు కలెక్టర్ నగేష్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. భారత రాజ్యాంగ రూపకర్తగా దేశ నిర్మాణంలో ఆయన చేసిన అపార సేవలను స్మరించుకున్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, విద్యా,ఉపాధి అవకాశాలు అంబేద్కర్ ఆశయాల





స్ఫూర్తితోనే కొనసాగుతున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆదర్శప్రాయుడని, అంబేద్కర్ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్ని ఉన్నత స్థాయిలో ఎదిగారని అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎఫ్ఓ జోజి,మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్,ఆర్డీవో రమాదేవి ,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్,రాజ్ కుమార్, కమిటీ గౌరవ అధ్యక్షులు ఆకుల పెంటయ్య, ఉత్సవాల కమిటీ చైర్మన్ దుబాషి సంజీవ్, వైస్ ఛైర్మన్ గరుగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, కడారి నాగరాజు,పాతూరి రాజు,సంజీవ, మురళీ,మైసయ్య, శ్యామిల్, బాలరాజు,అశోక్,యాదగిరి,సురేష్,సంగమేశ్వర్,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలి

**- సర్పంచ్ మద్దూరి సునీల్**

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట ఏప్రిల్ 14**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సుతార్ పల్లి సర్పంచ్ మద్దూర్ సునీల్ అన్నారు. రామాయంపేట మండల పరిధిలోని సుతార్ పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీల్ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం కృషిచేసిన






మహోన్న వ్యక్తి అంబేద్కర్ అని అంటరానితనం కుల నిర్మూల కోసం పాటుపడ్డ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

**చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సునీల్**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా సుతార్ పల్లి గ్రామంలోని బస్టాండ్ వద్ద వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి చలివేంద్రాన్ని సర్పంచ్ సునీల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుతార్ పల్లి సర్పంచ్ మద్దూరు సునీల్, ఉప సర్పంచ్, గ్రామ పాలకవర్గం, గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**- అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి**
**సర్పంచ్ బొమ్మెన మల్లేశం**

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట ఏప్రిల్ 14**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్





బొమ్మన మల్లేశం మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా భారతవనికి ఎనలేని కృషిచేసిన గొప్ప మహనీయుడు అని అన్నారు. భారత రాజ్యాంగంలో ప్రతి పౌరునికి తమ హక్కులు విధులు పొందుపరిచిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి, వార్డు సభ్యులు, బైండ్ల భూపాల్, తుడుం స్వామి, దొంతరమైన శ్యామల మధు, ఆశా వర్కర్ బాజా అనురాధ, దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పెద్ద రాజమూర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ లో మంగళవారం డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి మాల శ్రీనివాస్ మరియు సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాట్య ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన గ్రామస్తులకు ఎంతగానో ఆకట్టుకుంది.



బుధవారం, హైదరాబాద్
15-04-2026
http://siddipettimes.com
https://siddipettimes.com
సిద్దిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక



# మనువాదానికి వ్యతిరేకంగా పోరాడటమే అంబేద్కర్ కి మనం అర్పించే ఘన నివాళులు

**- మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్(CITU) జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట అర్బన్: ఏప్రిల్ 14**

మనువాదానికి వ్యతిరేకంగా పోరాటమే అంబేద్కర్ కు అర్పించే నిజమైన నివాళి అని సిద్దిపేట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(CITU) సిద్ది పేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. శనివారం రోజున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని సిద్దిపేట మున్సి పల్ కార్యాలయం ముందు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంబే ద్కర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించడం అంటే నేడు పాలకవర్గంగా ఉన్న బిజెపి ప్రభుత్వలసరిస్తున్న మతోన్మాద మనువాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం నికరంగా పోరాడినప్పుడు మాత్రమే అంబేద్కర్ కు మనమిచ్చే ఘనమైన నివ్వాల ని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుర్రం నరసింహులు సిద్దిపేట మున్సిపల్ అధ్యక్షులు దొబ్బెడ రాజయ్య యూనియన్ నాయకులు గ్యాదరి మహేష్ సత్యం అసక నరసింహులు విజయలక్ష్మి విమల వినోద తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోతే పోరాటాలు తీవ్రం

**- జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అప్పన్న రామ్ రెడ్డి**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, ఏప్రిల్ 14:**

రెడ్డి కార్పొరేషన్‌ను తక్షణం ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని రెడ్డి జేఏసీ నేతలు హెచ్చరించారు. ఏప్రిల్ 21న నిర్వహించను న్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో రెడ్డి జేఏసీ, రెడ్డి ఐక్య వేదిక, రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో మంగళ వారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అప్పన్న రామ్ రెడ్డి, నేతలు గోపు జైపాల్ రెడ్డి, ఏనుగు సంతోష్ రెడ్డి, బుట్టంగారి మాధవ రెడ్డి లు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్స రాలు గడిచినా, 2023 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని విస్మరించారని అన్నారు. ఈ అంశంపై ప్రభుత్వ పె ద్దలను పలుమార్లు కలిసినా ఎలాంటి స్పందన లభిం చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి వర్గ సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫల మైందని ఆరోపించారు. రెడ్డి హక్కుల సాధన కోసం పోరాటమే మార్గమని స్పష్టం చేశారు. ఈ నెల 21న జిల్లా కార్యాలయం ముందు జరిగే నిరసన దీక్షలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో గోపు జయపాల్ రెడ్డి, ఏనుగు సంతోష్ రెడ్డి, బుట్టంగారి మాధవ రెడ్డి, జిల్లా



అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దూది దుర్గారెడ్డి, దేవుని నర్సింహా రెడ్డి, దొంగల బాపు రెడ్డి, రామలింగా రెడ్డి, తిరుపతి రెడ్డి, రామచంద్ర రెడ్డి, గూడ పద్మా రెడ్డి, వంగ శైలజ రెడ్డి, గాల్ రెడ్డి, రాంరెడ్డి తదితరులు పా ల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం

**సిద్దిపేట టైమ్స్ సిద్దిపేట బ్యూరో :**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భం గా తలసేమియా చిన్నారుల కోసం స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాల లో మంగళవారం సేవాభావ్ ఫౌండేషన్ , మిత్ర బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యప్రకాష్ మాట్లాడు తూ తలసేమియా చిన్నారుల ను ఆడుకోవడానికి ఈ





కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వారు అవుతారని అన్నారు. రక్తదానం మహాదానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర బ్లడ్ సెంటర్ ప్రతినిధులు వేణు , సేవాభావ్ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ బి శ్రీకాంత్, ప్రతినిధులు అనిల్, సాయి కుమార్, రవి, శ్రవణ్ శ్రీనివాస్ రేవంత్ తదిత రులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిద్దిపేట్ టైమ్స్ బెజ్జంకి ::**

మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, ఉపాధ్యాయ, మేధావి సంఘాలు ఆయన సేవలను స్మరించుకొని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఎస్సై బోయిని సౌజన్య హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన దేశానికి ఎనలేని సేవలు అందించి బడుగు బలహీన వర్గాల పేద వర్గాల అందరికీ కూడా సమ న్యాయం కల్పించేలా రాజ్యాంగంలో ఎన్నో పొం దుపరిచారన్నారు. ఈరోజు ఆయన మన ముందు లేకపోయినా మన గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికీ నిలిచి ఉంటారని ఆయన కీర్తిని కొనియాడారు. భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ ఒకరని, ఐక్యరాజ్యసమితితో పాటు 132 దేశాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకుం టున్నారని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లు లింగాల నిర్మల లక్ష్మణ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కా ర్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్య క్షులు లింగాల శ్రీనివాస్,బీజేపీ అధ్యక్షులు కొలిపాక రాజు, సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, సీపీఎం మండల కార్యదర్శి తిప్పరపు శ్రీనివాస్,అం బేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు దీటి బాలనర్సు, ఎమ్మా ర్పిఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు,




మండల ఇంచార్జి చింతకింది పర్శరాములు,కొంపెల్లి రాజు, స్వేరో నాయకులు బోనగిరి ప్రభాకర్, బొర్ర సురేష్ కుమార్, ఉప్లేటి బాబు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

సిద్దిపేట టైమ్స్ ఏప్రిల్ 14 అక్బరుపేట/భూంపల్లి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అభ్యు న్నతి కోసం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఎంతోగానో కృషిచేశారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య లు అన్నారు.మంగళవారం అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలోనీ అక్బరుపేట చౌరస్తాలో గ్రామ సర్పంచ్ కుమార్, పాలకవర్గం, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి. ఆర్ అంబేద్క ర్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ తో కలిసి భూమి పూజ చేశారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కా ర్యక్రమంలో భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రవి,నాయకు లు బోయ శ్రీనివాస్,రాజు,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**సిద్దిపేట టైమ్స్ దేవరకద్ర**

నారాయణపేట జిల్లా మరికల్ మండలం పెద్ద చింతకుంట లో మం గళవారం అంబేద్కర్ విగ్రహాన్ని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆవిష్కరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకొని తమ స్వగ్రామమైన పెద్ద చింతకుంటలో అంబేద్కర్ విగ్రహా న్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, సంఘసంస్కర్తగా, దళితుల ఆశాజ్యోతి గా అంబేద్కర్ చేసిన సేవలను ఆయన కొనియా డారు. ఆయన జీవితం ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయంగా ఉన్నా అన్నారు. దేశ సమైక్యత, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించే దిశగా అందరు కలి సికట్టుగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పిలుపునిచ్చారు. ఈ విగ్రహ స్థాపన గ్రామ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.





# హిందూ సమ్మేళన ప్రత్యేక గీత ఆవిష్కరణ

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:**

మండలంలోని వీరన్న పేట గ్రామ శ్రీలక్ష్మీనర సింహస్వామి దేవాలయంలో చేర్యాల మండల కేంద్రానికి చెందిన కవి తెలుగు ఉపాధ్యాయు డు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్లపల్లి తిరుమల కాంతికృష్ణ రచించిన హిందూ సమ్మేళన ప్ర త్యేక గీతాన్ని ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన భజన కార్యక్రమ అనంతరం భక్త బృందం సమక్షంలో ఈ గీత ఆవిష్కరణ జరిగింది. అనంతరం గీత రచయిత గుళ్లపల్లి కాం తికృష్ణ కవిత దంపతులను ఆలయ వర్గాలు స్వా మివారి శేష వస్త్రములతో సన్మానించగా ఆలయ అర్చకులు రాఘవాచార్యులు మహదాశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో తౌట ఆంజనే యులు, ఉప్పల నాగరాజు, తడక లక్ష్మణ్, కల్వ కోట రవీందర్ రావు, అంబాల శ్రీనివాస్, ముసిని బాబు, గందె నరసింహులు, తాళ్లపల్లి శ్రీనివాస్, రాంరెడ్డి హనుమాన్ మాలాధారణ భక్తులు పాల్గొన్నారు.



# 20వ తేదీ నాటి హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:**

ఈనెల 20వ తేదీన కళ్యాణి గార్డెన్స్ లో జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సమావేశం జరిగే ఫంక్షన్ హాల్లో ఏర్పాట్లను పర్యవేక్షించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతి డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామి వి చ్చేస్తున్నారని ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూ బంధువులకు మహా అన్నదాన వితరణ కార్యక్రమం జరుగుతుందని అదే క్రమంలో శ్రీఆంజనేయ స్వామి మాలాధారణ చేసిన స్వాములకు ప్రత్యేక భిక్ష ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





# పోతారం లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్ :-**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పురస్కరిం చుకొని పోతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులతో కలిసి అంబేద్క ర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శప్రాయుడని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు మనందరం సమాన హక్కులతో జీవిస్తున్నామని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువత పాల్గొన్నారు.




# యువత భారతరత్న అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- దంతేపల్లి సర్పంచ్ మస్కూరి బాలరాజ్**

**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట ఏప్రిల్ 14**

అణగారిన వర్గాల కోసం వెనుకబడిన తరగతుల ప్రజల కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహె బ్ అంబేద్కర్ అని దంతేపల్లి సర్పంచ్ మస్కూరి బాలరాజ్ అన్నారు. మంగళవారం నాడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామపంచాయతీ ఆవరణలో అంబేద్కర్ చిత్రప టానికి సర్పంచ్ మస్కూరి బాలరాజ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య లిఖిత రాజ్యాంగం రాసిన ఘనత బాబా సాహెబ్ అంబేద్కర్ కు దక్కిందన్నారు. కుల నిర్మూలన కోసం పోరాటం చేసిన గొప్ప యోధుడన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి గా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మస్కూరి బాలరాజ్, ఉప సర్పంచ్ శ్యామ్ రాజ్, పంచాయతీ కార్యదర్శి రామరపు మాధవి, గ్రామ వార్డు సభ్యులు శ్యామల, గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రజలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కు ప్రజందరి వందనం

**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్ :-**

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 వ జయంతి సందర్బంగా మనోహరాబాద్ మండలంలోని పరికిబండ, కాళ్లకల్ గౌతోజీగూడ తదితర గ్రామాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరికిబండ గ్రామ పంచాయతి ఆవరణలో సర్పంచ్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు అంతకుముందు నాయకులు యువత బైక్ ర్యాలీ నిర్వహించారు. గౌతోజిగూడ గ్రామంలో ఎస్ఐ సుభాష్ గౌడ్ పాల్గొని సర్పంచ్ నాగరాజు తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కాళ్లకల్ గ్రామంలో నిర్వహించిన వేడుకలలో మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్



పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.



## హిందూ సమ్మేళనం విజయవంతం చేద్దాం

**సిద్దిపేట టైమ్స్, మనోహరాబాద్ :-**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ఈ నెల 19 తేదీన నిర్వహించునున్న హిందూ సమ్మేళనంను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు సూచించారు. మంగళవారం మండలం లోని కాళ్లకల్ బంగారమ్మ దేవాలయం లో పూజలు నిర్వహించి హిందూ సమ్మేళనం ప్రచారంను ప్రారంభించారు.హిందువులు అందరం ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్బంగా వారు తెలిపారు. సమ్మేళనం లో భారీ సంఖ్యలో హిందువులు పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు సత్తి రెడ్డి, కార్యనిర్వహణ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కార్యదర్శి గోపాల్, అనిల్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి:**

కొమరవెల్లి మండలంలోని రసూలాబాద్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ దళిత వెనుకబడిన పేద వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయాలు సమానత్వం, సామాజిక న్యాయం, విద్యాహక్కు లాంటివి నేటి యువతకు మార్గదర్శకాలని అన్నారు. గ్రామస్తులు ఈ విగ్రహాన్ని స్వయంగా నిర్మించుకోవడం సామాజిక చైతన్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదే క్రమంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చేర్యాల, కొమురవెల్లి మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళి

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగడి బజార్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ కమలాపురం గీతాంజలి, రిటైర్డ్ ఉద్యోగస్తులు గుస్క రామదాసు, శ్రీరామ్ మల్లయ్య, పుట్ట యాదయ్య, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులు కోడిపల్లి ప్రశాంత్ కుమార్, కాటం శ్రీనివాస్, పుట్ట మల్లికార్జున్, కమలాపురం రమేష్, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాం వెంకటేష్, సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పుట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**– యువత ఆయన ఆలోచనలు ఆదర్శంగా తీసుకోవాలి**

**సిద్దిపేట్ టైమ్స్ ములుగు ఏప్రిల్ 14**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, ములుగు కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. దండా రాజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్ష ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం హక్కుల పరిరక్షణ కోసం చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, అంబేద్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డా. జె. చీనా నాయక్, కార్య నిర్వాహక అధికారి డా. వి. సుచిత్ర తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, బోధనా బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.



## కోయిల్ సాగర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిద్దిపేట న్యూస్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ లో మంగళవారం రాత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## పెన్షనర్లకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ తప్పనిసరి

**- రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాచం శ్రీనివాస్ సూచన**

**సిద్దిపేట టైమ్స్,సిద్దిపేట, ఏప్రిల్ 14:**

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను రిటైర్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ నెల 17వ తేదీ లోపు పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాచం శ్రీనివాస్ సూచించారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాచం శ్రీనివాస్, ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రకాల పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్లతో పాటు బీడీ కార్మికుల పెన్షనర్లు కూడా తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలని తెలిపారు. పెన్షన్ పొందుతున్న ప్రతి లబ్ధిదారు నిర్దేశించిన గడువు లోపు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించకపోతే, వారి పెన్షన్ నిలిచిపోవచ్చన్నారు. అందువల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందుగానే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న వివిధ ఉచిత సేవలను కూడా రిటైర్డ్ ఉద్యోగులు ఉపయోగించుకోవాలని, వాటి గురించి అవగాహన పెంచుకోవడం అవసరమని ఆయన పేర్కొన్నారు. అధికారులు ఇచ్చిన గడువును గౌరవిస్తూ, ప్రతి పెన్షనర్ తమ బాధ్యతగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పెన్సర్లు ఏదైనా అవసరం ఉంటే సంప్రదించాలని కోరారు.

## నేడు ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటన

**సిద్దిపేట న్యూస్ దేవరకద్ర**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) బుధవారం నియోజకవర్గంలోని చిన్నచింతకుంట, కౌకుంట్ల, భూత్పూర్ మండలాలలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా ఉదయం 8 గంటలకు చిన్నచింతకుంట మండలం నెల్లికొండిలో ఐకెపి ఆధ్వర్యంలో, పిఏసిఎస్ ఆధ్వర్యంలో పల్లమర్రి,పర్దిపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. అలాగే పార్దిపూర్, గోప్యానాయక్ తండాలలో విద్యుత్ సమస్యను తీర్చడానికి ఇటీవల మంజూరు చేసిన 8 ట్రాన్స్ ఫార్మర్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. 10 గంటలకు కౌకుంట్ల మండల కేంద్రంలో మరియు అప్పంపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు.11:30 గంటలకు భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరవుతున్నారు. కావున ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.



## మార్కెట్ భూ బాధితులను మోసం చేసింది బీఆర్ఎస్ నేతలె

**- పది సంవత్సరాల పరిపాలనలో 250 గజాల ప్లాటు 3 లక్షలు ఇస్తానని రైతులను మోసం చేసింది కేసీఆర్ రె**
**- రైతులను నట్టెట్టే ముంచి కాంగ్రెస్ పైన బుడగ చల్లుతారా ?... రైతులకు క్షమాపణ చెప్పి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడగమను ప్రతాపరెడ్డి - తమిల్లి శ్రీనివాస్**

సిద్దిపేట టైమ్స్ ములుగు ఏప్రిల్ 14:

వంటిమామిడి కూరగాయల మార్కెట్ విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మళ్లి శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయనతో పాటు కడపల్ల నరసింహా రెడ్డి, కడపల్ల కృష్ణారెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో మార్కెట్ విస్తరణ కోసం భూ సేకరణ చేపట్టినా, రైతులకు హామీ ఇచ్చిన ప్లాట్లను ఇప్పటివరకు కేటాయించలేదని ప్రశ్నించారు. అప్పట్లో అధికారంలో ఉన్న నాయకులు ఇప్పుడు కూడా పదవుల్లో ఉన్నప్పటికీ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారని విమర్శించారు. రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, భూ బాధితులకు ప్లాట్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ గుప్త, డైరెక్టర్లు కుతాడి శ్రీనివాస్, శశి, ఆదాసు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**సిద్దిపేట టైమ్స్ ములుగు ఏప్రిల్ 14**

ములుగు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జై భీమ్ ప్రెసిడెంట్ బుడిగె మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ వాడకట్టు పెద్దలు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుడిగె మహేష్ మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. విద్య అనేది బానిసత్వం నుండి విముక్తి కలిగించే శక్తివంతమైన సాధనం అని, అణగారిన వర్గాలు తమ హక్కులను సాధించాలంటే తప్పనిసరిగా చదువుకోవాలని ఆయన పేర్కొన్నారు. కుల వ్యవస్థ దేశానికి క్యాన్సర్‌లాంటిదని, దళితులు ఆత్మగౌరవంతో జీవించాలని పిలుపునిచ్చారు. హక్కుల సాధనలో ఎవరిపై ఆధారపడకుండా స్వయంగా పోరాడి సాధించుకోవాలని అంబేద్కర్ భావజాలాన్ని వివరించారు. సమాజ అభివృద్ధి మహిళల స్థితిగతులపై ఆధారపడి ఉంటుందని అంబేద్కర్ నమ్మేవారని, మహిళా విద్య, సమానత్వానికి ఆయన ప్రాధాన్యం ఇచ్చారని మహేష్ తెలిపారు. కుల, మత భేదాలు దేశ ఐక్యతకు అడ్డంకి కాకూడదని, భారతీయులుగా అందరూ ఏకమై ఉండాలని అంబేద్కర్ బోధించిన విషయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ సంఘటన్ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు కడుపల్ల నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూతాడి శ్రీనివాస్, ఎస్టీ వాజిద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జై భీమ్ యువజన కమిటీ సభ్యులు, ఎస్సీ వాడకట్టు పెద్దలు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు



## అంబేద్కర్ జయంతి సందర్భంగా ములుగులో అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సిద్దిపేట టైమ్స్ ములుగు ఏప్రిల్ 14**

ములుగు: మండల కేంద్రమైన ములుగు గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా కొల్లేలీ స్వామి, ఉపాధ్యక్షునిగా పొట్టి వేణు బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుల సంఘ నాయకులు హాజరై, నూతనంగా ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కుల పెద్దలు, యువకులు భారీగా పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.



## కామ్రేడ్ భాగ్య కుటుంబానికి అండగా ఉంటాం

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**తొగుట (మీరుదొడ్డి) సిద్దిపేట టైమ్స్ ఎప్రిల్ 14.:**

ప్రజా సమస్యలపై పోరాడేందుకు అడవి బాట పట్టిన కామ్రేడ్ రూపీ అలియాస్ రంగబోయిన (భాగ్య) మరణించడం చాలా బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.సిద్దిపేట జిల్లా మీరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో కామ్రేడ్ భాగ్య కుటుంబాన్ని ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య తో కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం 24 సంవత్సరాలు పై చిలుకు ఉద్యమాల్లో పనిచేసి ఈప్రాంతం అభివృద్ధి కోసం ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేసి ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాలో సోమవారం జరిగిన ఎన్ కౌంటర్ లో భాగ్య మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు .భాగ్య కుటుంబనికి అండగా ఉంటామని తెలిపారు. ఛత్తీస్ ఘడ్ నుంచి భాగ్య మృతదేహం అర్ధరాత్రి వరకు గ్రామానికి చేరుకోనుందని బుధవారం అంతక్రియలు జరుపుతామని కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో తోట కమలాకర్ రెడ్డి.తోట అంజిరెడ్డి.సుకురి లింగం , బాగులు పాల్గొన్నారు.



# తొగుటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి**

**సిద్దిపేట టైమ్స్ తొగుట ఏప్రిల్ 14:**
తొగుట మండల కేంద్రంలో 135వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి అన్నగారిన వర్గాలకు సమాన హక్కుల కోసం జీవిత అంకితం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్లు పాగాల శోభా కొండల్ రెడ్డి, రాంపూరాం రమేష్,మార్కెట్ వైస్ చైర్మన్ కొంగరీ నర్సింలు,డైరెక్టర్లు చందా సత్తయ్య,బాలుమల్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు భారత్ తేజ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెం గుల సాయి ముదిరాజ్,సీనియర్ నాయకులు పబ్బతి మల్లారెడ్డి, నరసింహ రెడ్డి, నిరంజన్ రెడ్డి,కనకయ్య, స్వామి, చంద్,లింగాల కృష్ణ పాల్గొన్నారు.





# ఇందుప్రియల్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**దౌల్తాబాద్ ఏప్రిల్ 14(సిద్దిపేట టైమ్స్ )**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ ఆయన అన్నారు.ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమాజ స్థాపనకు అందరూ పాటు పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమ్మ స్వాతి స్వామి, అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షుడు సుంచు వెంకట్, ఉపాధక్యుడు రాజు, కోశాధికారి కరుణాకర్ శంకర్, దుబ్బాక ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్, వార్డ్ సభ్యులు,యూత్ సభ్యులు, పాల్గొన్నారు.









# అన్ని గ్రామాలలో జయంతి వేడుకలు

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**
భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావిగా మాత్రమే కాకుండా సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషిచేసి దేశానికి మార్గదర్శిగా ఎదిగిన తీరు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. సామాజిక అసమానతలు తీవ్రంగా ఉన్న కాలంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే అంటరానితనం, వివక్షలను ఎదుర్కొన్నారు. ఈ అనుభవాలే ఆయనలో సమానత్వ భావనకు పునాది వేశాయని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస, ఎంఈఓ రాజ గోపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్పనూరి ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మంకిడి స్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, సర్పంచ్ మసంపల్లి రాజు అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా. బి.ఆర్ అంబేద్కర్ దళిత బహుజనులు శ్రామికులు కర్షకులు కార్మికులు రైతులు మహిళలు సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి, హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేశాడు. ప్రపంచ దేశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దివాస్ గా ప్రకటించడం జరుగుతుందన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని భారత దేశంలో మాత్రం కొన్ని వర్గాలకే పరిమితం చేయడం బాధాకరం.ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లిన ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో చదివి ప్రపంచ స్థాయి మేధావిగా ఎదిగారు.భారత రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించిన ఆయన సమాన హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను రాజ్యాంగంలో పొందుపరిచారు. అణగారిన వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చట్ట పరిరక్షణలు తీసుకొచ్చారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే ఆయన పిలుపు సమాజ మార్పుకు దిక్సూచి అయ్యిందన్నారు. అణగారిన వర్గాల బాధలను తన బాధగా భావించి వారి అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసినందునే ప్రజలు కొనియాడుతున్నారు.అంబేద్కర్ ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రేరణనిస్తున్నాయి. కాబట్టి అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెడితేనే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష్, సిఆర్పి యాదగిరి, విజయ్ కుమార్, రాములు, స్వామి, మల్లేశం, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**దౌల్తాబాద్ ఏప్రిల్ 14(సిద్దిపేట టైమ్స్ )**
దౌల్తాబాద్ మండల కేంద్రమైన గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలు సమాజ అభివృద్ధికి కీలకం. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మనందరి బాధ్యత. విద్య, ఐక్యత, క్రమశిక్షణతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, వార్డు సభ్యులు ఆల్వాల వంశీ, తూర్పు శ్రీకాంత్, ముక్కెర రేణుక నర్సింలు, పాపగౌని ప్రవీణ్ గౌడ్, కేంసారం నాగరాజు, తలారి నవనీత ఏసు, జీర్కపల్లి ఇంద్ర నర్సింలు, జాలిగామ సులోచన శివకుమార్, కర్రోళ్ల రజిత మల్లేశం, జీర్కపల్లి నాగమణి నర్సింలు, విస్లావత్ లక్ష్మీ చందర్, మాజీ 7వ వార్డు బర్ జీర్కపల్లి పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





# స్ఫూర్తి ప్రధాత డా: బాబాసాహెబ్ అంబేద్కర్

**- మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

**తొగుట :** భారత దేశమే కాదు ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా: బాబా సాహెబ్ అంబేద్కర్ గారని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తొగుటలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ఆలోచనలు, ఆశయాలే నేటి సమాజానికి మార్గదర్శకాలని తెలిపారు... అదే స్ఫూర్తితో కే. చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ రాష్ట్ర సాధనలో అహర్నిశలు కృషి చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ నాడు కెసిఆర్ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటు దేశంలోనే అతి పెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి ఆంక్షలు విధించడం సబబు కాదన్నారు..దళితుల ఆర్థికాభివృద్ధి కోసం దళిత బంధు వంటి వినూత్న పథకాలను ప్రవేశపెట్టి, కాంట్రాక్టుల్లో, నామినేట్ పోస్టుల్లో రిజర్వేషన్లు కల్పించడం, ఉన్నత విద్యను అభ్యసించేందుకు దళిత విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమం లో మాజీ సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, సర్పంచ్ బక్క కనకయ్య, నాయకులు చిలువెరి మల్లారెడ్డి, దోమల కొమురయ్య, వేల్పుల స్వామి, సుతారి రమేష్, ఎల్లం, మంగ నర్సింలు, మాదాసు అరుణ్ కుమార్, బండారు స్వామిగౌడ్, డబ్బికారి పెంటోజీ, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శివయ్య, భాస్కర్ గౌడ్, సుభాష్, ప్రశాంత్, పర్శయ్య, పర్శరాములు, ఎల్లగౌడ్, భాస్కర్, కమలాకర్, కృష్ణ, యాదగిరి, కిషన్, ఆంజనేయులు, గణేష్, నరేందర్, వెంకటేష్, జహంగీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..







# గొడుగుపల్లిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి, వేడుకలు

**సిద్దిపేట టైమ్స్, దౌల్తాబాద్, ఏప్రిల్ 14:**
దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో సర్పంచ్ మద్దెల వనజ స్వామి మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం అనే విలువలతో సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని, ప్రతి యువకుడు అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. గ్రామంలోని యువత, విద్యార్థులు రాజ్యాంగ విలువలను తెలుసుకుని సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధిలో బడుగు బలహీన వర్గాల భాగస్వామ్యం పెరగాలని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలనే అంబేద్కర్ సందేశాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని నాయకులు తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు గ్రామ స్థాయిలో ఐక్యతతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, మాజీ జెడ్పీటీసీ రణం జ్యోతి, నాయకులు నల్ల ఆంజనేయులు, దుర్గని నర్సింలు, మంత్రి కర్ణాకర్, నల్ల కర్ణాకర్, మల్లాని బాబు, రవి నాయక్, దుర్గని అశోక్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచమేధావి భారత దేశంలో కొందరివాడు ఎలా అయ్యాడు..??

**- బాల్యం నుంచి రాజ్యాంగ శిల్పిగా... సమానత్వానికి అంబేద్కర్ జీవితం మార్గదర్శి**
**- బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దివాస్ గా గుర్తించిన ఐ.రా.స.**
**- అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తేనే నిజమైన జయంతి జరుపుకున్నట్టు.**

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**



భారతదేశంలో జన్మించినది మొదలు అడుగడుగునా అవమానాలు వివక్షత అంటరానితనం ఎదురుకొని మొక్కమని దీక్షతో ప్రపంచానికే విజ్ఞాన గనిగా ఎదిగి దేశానికి మార్గనిర్దేశం చూపిన మహనీయుడు డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్. ప్రపంచంలో 150 పైగా దేశలలో అంబేద్కర్ జయంతి గొప్పగా నిర్వహిస్తారు. ప్రపంచ స్థాయి యూనివర్సిటీలలో అంబేద్కర్ విగ్రహాలు ప్రతిష్టించి గౌరవిస్తారు. ఐక్యరాజ్యసమితి బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రపంచ విజ్ఞాన దివాస్ గా జరుపుకోవాలని నిర్ణయించింది. అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధిస్తే భారతదేశంలో మాత్రం కొన్ని వర్గాలకే పరిమితం చేశారు. వాస్తవానికి అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదలు, శ్రామికులు, రైతులు, కార్మికులు బడుగు బలహీన వర్గాలు కులమత వర్గ బేధ లేకుండా సబ్బండ వర్గాల కోసం పోరాటం చేసి హక్కులు సాధించి పెట్టాడు. కార్మికులకు 12 గంటలు నుంచి 8 గంటల పని గంటలు అంబేద్కర్ కృషి వల్లనే. సమాజంలో జీవించే సకల జీవరాశికి కూడా ఈ దేశంలో జీవించే హక్కు కల్పించాడు. ఇది గుర్తించక కేవలం కొన్ని వర్గాలకే అంబేద్కర్ ను పరిమితం చేయడం దౌర్భాగ్యకరం.

భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన బాల్యం నుంచి ప్రారంభమైన పోరాట జీవితం, సమాజ మార్పుకు చేసిన కృషిని ఒక్కసారి గుర్తు చేసుకుందాం.

బాల్యం నుంచి అంటరానితనం మధ్య పెరిగిన బాలుడు

అంబేద్కర్ గారు 1891 ఏప్రిల్ 14న జన్మించారు. చిన్నప్పటి నుంచే కులవివక్షను ఎదుర్కొన్నారు. పాఠశాలలో ఇతర పిల్లలతో కలిసి కూర్చోనివ్వకపోవడం, తాగునీళ్లు కూడా ఇవ్వకపోవడం వంటి అనుభవాలు ఆయనను తీవ్రంగా కలిచివేశాయి. “నీళ్లు కూడా తాగనీయని రోజులనుంచి దేశానికి చట్టాలు రాసిన స్థాయికి ఎదిగాడు” అన్నది నిజం.

విద్యాభ్యాసం ప్రపంచాన్ని అలరించిన ప్రతిభ

అన్ని అవరోధాల మధ్య అంబేద్కర్ గారు చదువును ఆయుధంగా తీసుకున్నారు. ముంబైలో చదువుకొని, తరువాత విదేశాలకు వెళ్లి ఉన్నత విద్యను అభ్యసించారు.అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో ఉన్నత చదువులు, ఇంగ్లాండ్‌లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఆర్థిక శాస్త్రం పూర్తి చేసి గొప్ప పండితుడిగా నిలిచారు. “చదువే ఆయుధం అని చూపించినోడు బాబాసాహెబ్”.

మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లు

మహిళలు కూడా సమాన హక్కులు పొందాలని అంబేద్కర్ గారు గట్టిగా పోరాడారు. ఇందుకోసం ఆయన హిందూ కోడ్ బిల్లును తీసుకొచ్చారు. ఇందులో మహిళలకు ఆస్తి, వివాహ, విడాకుల హక్కులు ఇవ్వాలని ప్రతిపాదించారు.ఈ బిల్లును ఆధిపత్య మనువాద భావజాలంతో పార్లమెంటులో చట్టం కాకుండా అడ్డుకుంటే, మహిళల నైతిక అభివృద్ధే దేశ అభివృద్ధిగా భావించి మహిళలకు న్యాయం చేయలేని నేను న్యాయశాఖ మంత్రి పదవికి అనర్హుడనని 1951 సెప్టెంబర్ 27న న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

పూనా ఒప్పందం – దళితుల రాజకీయ హక్కులు (24091932).

దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని అంబేద్కర్ గారు డిమాండ్ చేశారు. అయితే గాంధీజీ నిరాహార దీక్ష చేయడంతో, చివరికి చర్చల ద్వారా 1932 సెప్టెంబర్ 24న పూనా ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ద్వారా ప్రత్యేక నియోజకవర్గాల బదులుగా సాధారణ నియోజకవర్గాల్లోనే దళితులకు రిజర్వ్ సీట్లు కల్పించబడ్డాయి.

ఓటు హక్కు – అందరికీ సమాన హక్కు.

దేశ భవిష్యత్తు కోసం ఓటు హక్కు ఎలా ఉండాలి అన్న దానిపై 1932 లో నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జవహర్ లాల్ నెహ్రూ భూమి ఉన్న వారికి ఓటు హక్కు ఉండాలని, గాంధీజీ డిగ్రీ చదివిన వారికి ఓటు హక్కు ఇవ్వాలని, సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆదాయ పన్ను చెల్లించే వారికి ఓటు హక్కు కల్పించాలనీ సూచించారు. కానీ భారత దేశం ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిని ప్రజాస్వామ్య దేశం అనిపించుకోవాలి అంటే కులమత, వర్గం, ధనిక పేద అని బేధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించాలని సూచించడంతో భారత పౌరులకు ఓటు హక్కు కల్పించారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఒకే విలువ ఉంటుంది.ఇదే నేటి సార్వత్రిక ఓటుహక్కుగా అమల్లోకి వచ్చింది.

రిజర్వేషన్లు వెనుకబడిన వర్గాలకు బలం

సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ గారు రాజ్యాంగంలో ప్రత్యేక నిబంధనలు చేర్చారు.
ఆర్టికల్ 340 – బీసీల అభివృద్ధి.
ఆర్టికల్ 341 – ఎస్సీ కులాల గుర్తింపు.
ఆర్టికల్ 342 – ఎస్టీ కులాల గుర్తింపు.
ఇటీవల ఉన్న జనాభా కంటే అధిక శాతం రిజర్వేషన్ పొందుతున్న ఈడబ్ల్యుసి రిజర్వేషన్ కూడా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే సాధ్యం అయ్యింది.

ఇలా రిజర్వేషన్ వ్యవస్థకు పునాది వేశారు..

ఇలా చెప్పుకుంటూ పోతే అంబేద్కర్ దేశంలో అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం, రక్షణ కోసం తన జీవితాంతం కడుపేదరికం అనుభవిస్తూ, భార్య బిడ్డలను కోల్పోయి దేశ ప్రజల కోసం త్యాగం చేస్తే అతడిని కొన్ని వర్గాలకే పరిమితం చేయడం మన దేశం ఆయనకు ఇస్తున్న గౌరవం..?? అంబేద్కర్ కలలుగన్నా సమసమాజం స్థాపన కలగానే మిగిలిపోతుంది.. నేటి వరకు కూడా కులాలు, మతాల పేరు నిత్యం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పై దాడులు జరుగుతూనే ఉన్నాయి. అంబేద్కర్ చెప్పినట్టు రాజ్యాధికారంలోకి రాని జాతులు అంతరించిపోయాయి అని, దేశ జనాభాలో నూటికి 85 శాతం ఉన్న బహుజనులు రాజ్యాధికారంలోకి రావాలంటే ఈ ఏకం కావాల్సిన అవసరం ఉంది. అంబేద్కర్ వారసులమని చెప్పుకునే వ్యక్తులు, ఆయన జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహించడం కాదు... ఆయన ఆశలను ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి...

**- పుట్ట రాజు**
**రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు.**